క్లుప్తంగా

ప్రజాతంత్ర వామపక్ష అభ్యర్థులను గెలిపించాలి



మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

తుంగతుర్తి : మతతత్వ బీజేపీని ఓడించి ప్రజాతంత్ర వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యుల సంయుక్త సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు రాగానే ప్రజల వద్దకు వచ్చి ఆచరణకు సాధ్యంకాని హామీలను ఇచ్చే మోసపూరిత నాయకులకు ఓట్లు వేయొద్దని అన్నారు. ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడే వారికే మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు యాకలక్ష్మి, కోట గోపి, బుర్ర శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, కడియం కుమార్, వజ్జె శ్రీను, భాస్కర్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అవినీతి పాలనను అంతమొందించాలి

నూతనకల్ : రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనను ప్రజలు తమ ఓటు ద్వారా అంతమొందించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. శనివారం బిక్కుమళ్ల, పెద నెమిల, దిర్శనపల్లి, ఎర్రపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, జిల్లా కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, కంచెర్ల నర్సింహారెడ్డి, బీజేపీ నూతనకల్, మద్దిరాల మండలాల అధ్యక్షులు మద్ది సంజీవరెడ్డి, భూతం విద్యాసాగర్, కప్పల సత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

అర్వపల్లి : మోతె మండల పరిధిలోని నామవరం గ్రామానికి చెందిన కన్మంతరెడ్డి వాసుదేవరెడ్డి కుటుంబీకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి–డాక్టర్ గీత దంపతులు శనివారం వారికి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు సాయం అందిస్తున్నట్లు చెప్పారు.ఈ సరుకులను కొణతం సుభాష్‌రెడ్డి, సూరం అనిల్‌రెడ్డిల ద్వారా పంపించారు.

కాంగ్రెస్ నాయకుల పూజలు

పెన్‌పహాడ్ : సూర్యాపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ అనంతారం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జానిమియా, గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జెల సైదిరెడ్డి, కొడిదల రాంబాబు, మైసయ్య, కారింగుల రాజు, ఉపేందర్‌రెడ్డి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.


చరిత్ర ఘనం.. పునర్నిర్మాణంపై నిర్లక్ష్యం



శిథిలావస్థలో ఉన్న ఆలయం

నడిగూడెం : నడిగూడెం మండల పరిధిలోని సిరిపురం సమీపాన దాదాపు 200 ఏళ్ల నాటి శ్రీ రంగనాయకస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. గత 30 సంవత్సరాలుగా ఆలయంలో దీపారాధన చేపట్టడం లేదు. దీంతో ఆలయ పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు దేవాదాయ శాఖ నుంచి రూ.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులు మంజూరై దాదాపు ఆరు నెలలు కావస్తుంది. అయినా నేటికీ పునర్నిర్మాణ పనులు చేపట్టలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎంతో చరిత్ర ఉన్న ఈ దేవాలయ పునర్నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి

నడిగూడెం : పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి కోరారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన పాజిటివ్ పేరెంటింగ్, రీడింగ్ లైబ్రరీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ వసంత, రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రచార హోరు.. బీఆర్‌ఎస్ జోరు

- గ్రామాల్లో బైక్ ర్యాలీ, కళాప్రదర్శనతో మంత్రి జగదీష్‌రెడ్డికి ఘన స్వాగతం



ర్యాలీలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, అనంతారం, అన్నారం బ్రిడ్జి, అన్నారం, నారాయణగూడెం, నాగులపహాడ్ గ్రామాల్లో శనివారం మంత్రి జగదీష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆయనకు యువకులు బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం పలికారు. అనంతారం గ్రామంలో మంత్రి జగదీష్‌రెడ్డి గెలుపు కోసం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతారం, అన్నారం, నాగులపహాడ్, నారాయణగూడెం గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పలు గ్రామాల్లో మహిళలు మంత్రికి హారతి పట్టి తిలకం దిద్దారు. అన్నారం బ్రిడ్జి గ్రామంలోని దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మరింత అభివృద్ధికి మరోచాన్స్ ఇవ్వండి

సూర్యాపేట : మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వమే సూర్యాపేట ప్రజలకు శ్రీరామరక్ష అని, సూర్యాపేటను ఇంకా అభివృద్ధి చేయడానికి మరో చాన్స్ ఇవ్వాలని జగదీష్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత కోరారు. శనివారం పట్టణంలోని 17వ వార్డు అంబేద్కర్‌నగర్, చింతలచెరువులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. సూర్యాపేట నియోజకవర్గాన్ని రూ.8వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఆరు కాదు 60గ్యారంటీలు ఇస్తామన్న ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.



మంత్రికి స్వాగతం పలుకుతున్న నాయకులు





సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



సూర్యాపేట : ప్రచారం చేస్తున్న గుంటకండ్ల సునీత

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ



యాదగిరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన ఒగ్గు లింగయ్య, దోసపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు సద్దల యాదగిరి ఇటీవల మృతి చెందారు. దీంతో మృతుల కుటుంబాలను మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ ఛైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌లు రాయిలి లక్ష్మి, దొంగరి సుధాకర్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు మద్దతుగా నిలవాలి



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

ఆత్మకూర్ (ఎస్) : సమాజంలో, కుటుంబంలో ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడాలని, ఆడపిల్లల్లో ఆత్మ స్థైర్యం పెంచేలా వారికి మద్దతుగా నిలవాలని ఎంవీ ఫౌండేషన్ రాష్ట్ర సమన్వయకర్త భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువజన సంఘాలకు జెండర్ సమానత్వంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లలపై ఉన్న ఆంక్షలు తొలగించేందుకు యువజన సంఘాలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత, పవన్, వెంకటేష్, చైతన్య, నితిన్, నాగరాజ్, రాజకుమార్, గోపాల్ రెడ్డి, మల్లేష్, నవీన్, సతీష్, విష్ణు, మహేష్, విజయ్, ఎంవీ ఫౌండేషన్ ఆర్గనైజర్లు నాయిని సైదులు, అలివేల, జయలలిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : నూతనకల్ మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన మరికంటి మనీషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం, పన్నాల సైదిరెడ్డి రూ. 5వేల నగదు అందజేశారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చెవగాని యాదగిరి, మరికంటి సైదులు, పల్సా శ్రీహరి, రజినీకాంత్, సుధాకర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మాటలు నమ్మి మోసపోయాం



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

చివ్వెంల : రెండుసార్లు కేసీఆర్ మాటలు నమ్మి మోసపోయామని, ఈసారి మోసపూరిత హామీలను నమ్మొద్దని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని తుల్జారావుపేట గ్రామంలో నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొని మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలు సంతోషంగా లేరని అన్నారు. కేసీఆర్ ప్రకటించే సంక్షేమ పథకాల మోజులో పడితే మన కష్టాలు మనమే తెచ్చుకున్నట్లు అవుతుందని తెలిపారు. పేదలను, నిరుద్యోగులను, రైతులను మోసం చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిస్తే సూర్యాపేటకు రైల్వే లైన్ తీసుకువస్తానని తెలిపారు. అనంతరం ఆత్మకూరు మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి బీజేపీలో చేరారు. ఆయనకు సంకినేని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేర్వాల లక్ష్మణ్‌రావు, ధరావత్ శ్రీనివాస్ నాయక్, బిట్టు నాగరాజు, జంపాల వెంకన్న, బానోతు లలిత, రామకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

భానుపురి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కోడి శివ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి దామోదర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సారగండ్ల సత్యనారాయణ, పెండ్యాల రమణ, పత్తెపు సత్యనారాయణ, మోర మల్సూర్, వార్డు యూత్ అధ్యక్షుడు గొండ్ర హరీష్, మేడబోయిన నాగరాజు, మోర శభరి, కనకుంట్ల నాగరాజు, గొండ్ర మల్లేష్, పఠాని సైదులు, ఉత్తెర్ల సాయి, గణేష్, చందన బోయిన వెంకటేష్, నక్క మణి, సారగండ్ల సాయి రోహిత్, బోయిన సాయి, కొండ నవీన్, నాగరాజు, మోర పద్మ, మోర అజయ్, శ్రీను, విజయ్, నల్లమేకల చంద్రకళ, కోడి వెంకమ్మ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మండలంలోని కేసారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి సహకారంతో తెలంగాణ జాగృతి జిల్లా కో కన్వీనర్ బత్తుల రంజిత్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నుంచి 100మంది కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి దామోదర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, కోతి గోపాల్ రెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలు కోరారు. శనివారం సూర్యాపేటలోని ఆర్డీఆర్ నివాసంలో నూతనకల్‌కు చెందిన ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, బిక్కుమళ్ల సర్పంచ్ బొల్లెపల్లి అశోక్, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, వెంకన్న, కనకం వెంకన్నలతో పాటు మరో 40మంది కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, ప్రసాద్‌రావు, కృష్ణ పాల్గొన్నారు.

గోదావరి జలాలతో భూములు సస్యశ్యామలం



మానసపురం తండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



ఏనకుంట తండాలో కిషోర్‌కుమార్‌కు తిలకం దిద్దుతున్న సర్పంచ్ విజ్జి



మానసపురంలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

తుంగతుర్తి : కాళేశ్వరం జలాలతో బీడు భూములు సస్యశ్యామలం అయ్యాయని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఏనకుంటతండా, మానసపురం, రావులపల్లి, రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండా, బాపాన్ బాయి తండా, గొట్టపర్తి, వెంపటి, కాశీ తండా, సింగారం తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఆయనకు ప్రతి గ్రామంలో ప్రజలు కోలాటాలతో, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ మాట్లాడారు. బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అన్నారు. నియోజకవర్గంలో 70 ఏళ్లో చేయని అభివృద్ధిని 9ఏళ్లో చేసి చూపించిన ఘనత తనకే దక్కుతుందని అన్నారు. 2014కు ముందు నియోజకవర్గంలో 18వేల ఎకరాల భూమి సాగులో ఉండేదని.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కాళేశ్వరం జలాలతో లక్ష ఎకరాలను సాగులోకి తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్ర ఆదాయం పెంచి ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా పంచడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేసిందని అన్నారు. భూమిలేని పేదలను ఆదుకోవడానికి కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేస్తామని అన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, రైతులకు పెట్టుబడి సాయం కింద దశలవారిగా ఎకరానికి రూ.16వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. తనను మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావు, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నల్లు రామచంద్రారెడ్డి, పులుసు యాదగిరి, విజ్జి, లత, విజయ్‌కుమార్‌రెడ్డి, పద్మ, సత్యనారాయణ, సాయిలు, వీరస్వామి, పూర్ణ, దశరథ, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కిషోర్ గెలుపు కోసం ప్రచారం

అర్వపల్లి : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అసెంబ్లీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను మూడోసారి గెలిపించాలని కోరుతూ శనివారం పర్సాయపల్లిలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కొప్పుల భరత్‌రెడ్డి, పందిరి యుగేందర్, మిర్యాల వెంకన్న, సుధాకర్, కృష్ణ, లింగయ్య, మహంకాళి, సైదులు, రాములు పాల్గొన్నారు.

జీవాలకు పీపీఆర్ టీకాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్లపహాడ్‌లో శనివారం 400 గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేశారు. ప్రభుత్వం అందించే ఈ టీకాలను పెంపకందారులు తప్పకుండా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓ కేఎస్‌ఎస్. పద్మ, సిబ్బంది యాకయ్య, యాదగిరి, పెంపకందారులు చెవుల మల్లయ్య, బొల్లం చంద్రయ్య, ఉగ్గం చంద్రయ్య, బొల్లం లచ్చయ్య పాల్గొన్నారు.

ఆర్డీఆర్‌ను కలిసిన మందుల సామేల్



ఆర్డీఆర్‌ను కలిసి మాట్లాడుతున్న సామేల్

సూర్యాపేట : మాజీ మంత్రి, సూర్యాపేట అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి మందుల సామేల్ శనివారం రాత్రి సూర్యాపేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో తన గెలుపునకు సహకరించాలని దామోదర్‌రెడ్డిని కోరారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ తదితరులు ఉన్నారు.

తుంగతుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

తిరుమలగిరి : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. శనివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 25 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుడిగా పని చేశానని, ప్రజలంతా ఆశీర్వదించి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు. ఈ సమావేశంలో స్టార్ క్యాంపెయినర్ తీన్మార్ మల్లన్న, నాయకులు ఇటికాల చిరంజీవి, యుగేందర్, వై.నరేష్, రాజయ్య, ఎండీ.హాసీఫ్, అమరేందర్‌రెడ్డి, అంబేద్కర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పంచాయతీలకు సొంత భవనాలు

- జాజిరెడ్డిగూడెం పరిధిలోని ఒక్కో గ్రామానికి రూ.20లక్షల నిధులు
- ఇప్పటికే కొన్ని గ్రామాల్లో జరుగుతున్న భవనాల నిర్మాణం



రామన్నగూడెంలో నిర్మాణంలో ఉన్న భవనం



బొల్లంపల్లిలో స్లాబ్ దశలో..

అర్వపల్లి : కొత్త గ్రామ పంచాయతీలకు అంచెలంచెలుగా సొంత భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లిలో ఇటీవల కొత్తగా గ్రామ పంచాయతీ భవనం నిర్మించి వినియోగంలోకి తెచ్చారు. బొల్లంపల్లి, ఉయ్యాలవాడ, రామన్నగూడెం, సూర్యనాయక్‌తండాల్లో ప్రస్తుతం గ్రామ పంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. అయితే ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సొంత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి నిధులు మంజూరు చేయగా పనులు చేపట్టారు.

రెండు భవనాల పనులు స్లాబ్ లెవల్‌కు..

బొల్లంపల్లిలో కార్యాలయ భవనం పనులు స్లాబ్ వరకు వచ్చాయి. రామన్నగూడెంలో భవన నిర్మాణానికి స్లాబ్ వేయుటకు పనులు చేస్తున్నారు. ఇక ఉయ్యాలవాడలో భవన నిర్మాణానికి స్థల సమస్యతో పనులు ప్రారంభం కాలేదు. కాగా సూర్యానాయక్‌తండాలో భవన నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు. వీలైనంత త్వరలో ఈ రెండు చోట్ల పనులు ప్రారంభించనున్నట్లు పీఆర్ ఏఈఈ అశోక్ తెలిపారు.

పనులు జరుగుతున్నాయి



మా గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి హెచ్ఎం మోర ఆనంద స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. దీంతో ఆ స్థలంలో భవన నిర్మాణ పనులు చేపట్టాం. ప్రస్తుతం స్లాబ్ లెవల్ వరకు పనులు జరిగాయి. తొందరలోనే పనులు పూర్తి చేస్తాం.

– రమావత్ పీరమ్మ, సర్పంచ్, రామన్నగూడెం

స్లాబ్ పూర్తయింది



బొల్లంపల్లిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం భవనానికి స్లాబ్ వేసే పని పూర్తయింది. మిగిలిన పనులు కూడా త్వరలో చేపడుతాం. ప్రస్తుతం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గతంలో నిర్మించిన పాత భవనంలోనే కొనసాగిస్తున్నాం.

– దానం సుజాతయాదగిరి, సర్పంచ్, బొల్లంపల్లి

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



తిరుమలగిరి: కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి శనివారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో జంపాల భిక్షపతి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వాసు, సోమాచారి, బాబురావు, సుధాకర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, అమరేందర్‌రెడ్డి, భిక్షంరెడ్డి, అశోక్‌రెడ్డి, జమ్మిలాల్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

తిరుమలగిరి మండలంలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్‌ఎస్‌కు శనివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. రాజీనామా చేసిన వారిలో జలాల్‌పురం సర్పంచ్ కొమ్ము వెంకన్న, మామిడాల సర్పంచ్ బెడిదె కరుణాకర్, రాఘవపురం ఉప సర్పంచ్ యాకేష్, వార్డు సభ్యులు కొమ్ము రేణుక, గొడుగు రేణుక, చొగోని శ్రీనివాస్, అశోక్, సోమన్న, రఘు, సుందర్, తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన వివిధ పార్టీల నాయకులు శనివారం డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. గ్రామానికి చెందిన నర్సింగ సమ్మయ్య, బొల్లం సైదులు, కట్టెల వీరయ్య, గీస సురేష్, గీస రాము, గీస సందీప్, చింతల కిరణ్‌తో పాటు కొంతమంది కాంగ్రెస్‌లో చేరగా వారికి నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య, నర్సింగ కృష్ణమూర్తి, మామిడి సత్యనారాయణ, జలందర్, కుంభం యాదయ్య, సైదుల కిరణ్, రాంబాబు, యాదగిరి, నిరంజన్, కోటి, సురేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప సభకు తరలిన నాయకులు

తిరుమలగిరి : హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మాదిగల విశ్వరూప బహిరంగ సభకు తిరుమలగిరి మండలం నుంచి శనివారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందుకూరి సోమయ్య, కందుకూరి లక్ష్మయ్య, శ్రీను, సోమన్న, సుధాకర్, వెంకన్న, యాకన్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప సభకు మండల పరిధిలోని గ్రామాల నుంచి శనివారం భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరశురాములు, బత్తుల నాగమల్లు, రమేష్, సందీప్, వెంకన్న, సాయి పాల్గొన్నారు.

చివ్వెంల: విశ్వరూప మహాసభకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి కిరణ్‌కుమార్, రావిచెట్టు లింగస్వామి, కలకొట్ల మల్లయ్య, మైసయ్య, శ్రీను, ఈదయ్య, సైదులు, గుర్వయ్య,. గోపాల్, రాములు పాల్గొన్నారు.

అర్వపల్లి : హైదరాబాద్‌లో శనివారం జరిగిన విశ్వరూప మహాసభకు జాజిరెడ్డిగూడెం, కాసర్లపహాడ్ నుంచి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇటికాల చిరంజీవి, రింగు బాలయ్య, రామ్మూర్తి, బాబురావు, కిరణ్, చింత నర్సింహ, కొమ్ము విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీలు ప్రారంభం

కోదాడఅర్బన్ : విద్యార్థుల చదువుతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు కీలకమైనవని కోదాడ ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్ అన్నారు. జాతీయ విద్యాదినోత్సవం, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోదాడలోని కేఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించారు. కోదాడ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ఆయా ప్రాంతాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



వేడుకల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మునగాల : మండల కేంద్రంలోని మునగాల పబ్లిక్ స్కూల్‌లో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. తాము ఎంచుకొన్న పాత్రల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మినిస్టర్ పాత్రలో వర్షిత, ఎమ్మెల్యేగా లెనిన్, కలెక్టర్‌గా మనీషా, ఎండీఓగా తాప్సి, డీఈఓగా నందిని, ప్రిన్సిపాల్‌గా అరుణ్‌సాయి వ్యవహరించారు. వేడుకల్లో పాఠశాల చైర్మన్ గడ్డం కవిత, ప్రిన్సిపాల్ మొగిలిచర్ల వీరయ్య, ఉపాధ్యాయులు సైదాబాబు, యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.